ఇంటింటా సంక్రాంతి వేడుకలు

● సందడిగా మారిన గ్రామాలు ● ఘుమఘుమలాడిన పిండి వంటకాలు

నమస్తే నెట్‌వర్క్, జనవరి 16 : సంక్రాంతి వేడుకలు ఊరూరా ఘనంగా జరిగాయి. భోగి, సంక్రాంతి, కనుమ వేడుకలను ఇంటింటా మూడు రోజుల పాటు కుటుంబ సమేతంగా నిర్వహించుకున్నారు. ఇళ్ల ముంగిళ్లలో మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. వాటిలో నవధాన్యాలు, రేగు పళ్లు, గరకపోచ, పిండి పూల మొక్కలను వేసి ఆవుపేడతో తయారు చేసిన గొబ్బెమ్మలు, పసుపు కుంకుమతో పూజలు చేసి ముగ్గుల మధ్యలో పెట్టారు. మూడు రోజుల పాటు ప్రజలు ఇళ్లలో పిండి వంటలు తయారు చేసుకున్నారు. ఇంటిల్లిపాది ఆలయాలకు వెళ్లి ఇష్ట దైవాలకు పూజలు నిర్వహించారు. చిన్నాపెద్ద తేడా లేకుండా పతంగులు ఎగురవేసి సంబురాలు చేసుకున్నారు. ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముగ్గురిని గాయపరిచిన చైనా మాంజా

పోచమ్మమైదాన్, జనవరి 16: చైనా మాంజాతో ముగ్గురు గాయపడిన ఘటన పోచమ్మమైదాన్-దేశాయిపేట రోడ్డులో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. సంక్రాంతి సందర్భంగా పిల్లలు పతంగులు ఎగురవేశారు. ఈ క్రమంలో ఒకదానికొకటి తాకి గాల్లో తెగిపోయాయి. చైనా మాంజా ఉన్న గాలిపటం రెండు ద్విచక్ర వాహనాలు రోడ్డుపై వెళ్తుండగా వెనక కూర్చున్న ఇద్దరు అమ్మాయిల చేతులకు తాకడంతో తీవ్రంగా గాయపడ్డారు. అలాగే, వెనకాలే మరో బైక్‌పై వస్తున్న వ్యక్తి మెడకు తాకడంతో తీవ్ర గాయమైంది. అతడిని వెంటనే వరంగల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అతడి మెడకు 15కు పైగా కుట్లు పడినట్లు సమాచారం.

వరంగల్ ఆర్టీవో బాధ్యతల స్వీకరణ

ఖిలా వరంగల్, జనవరి 16: వరంగల్ ఆర్టీవోగా రంగారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన అఫ్రిన్ సిద్ధిఖీ పెద్దపల్లికిగా బదిలీ కాగా, అక్కడ విధులు నిర్వర్తించిన రంగారావు వరంగల్‌కు వచ్చారు.

పాలక మండలి ప్రకటించకుండానే ఫ్లెక్సీలు

పర్వతగిరి, జనవరి 16: గోపనపెల్లి దూడెల మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ పాలక మండలిని అధికారికంగా ప్రకటించకముందే కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కొద్దిసేపు పాత చైర్మన్ పాలక మండలి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఆలయ పాలక మండలిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకుండానే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం సరికాదని ఉపసర్పంచ్ సూర అశోక్, పాలక మండలి మాజీ చైర్మన్ బెల్లం బాలరాజు, సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
DPO శాఖ, హనుమకొండ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, DPO శాఖ, హనుమకొండ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత: శ్రీ అరందర్ జ్ఞానేశ్వర్ తండ్రి నర్సోజీరావు మరియు శ్రీమతి అరందర్ సంధ్యరాణి భర్త జ్ఞానేశ్వర్, నివాసం: ఇం.నం. 16-1-551/1, కరీమాబాద్, వరంగల్, వరంగల్ జిల్లా** వారికి **18-05-2022 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **30-04-2022** నాటికి **రూ. 8,12,696.44 పై. (ఎనిమిది లక్షల పన్నెండు వేల ఆరు వందల తొంబై ఆరు రూపాయల నలభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు **01-05-2022** నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.
రుణగ్రహీత/హామీదారు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **11 జనవరి 2024న** నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **30-04-2022** నాటికి **రూ. 8,12,696.44 పై. (ఎనిమిది లక్షల పన్నెండు వేల ఆరు వందల తొంబై ఆరు రూపాయల నలభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు **01-05-2022** నుండి దానిపై వడ్డీ, వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, DPO శాఖ** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ
ఉర్సు గ్రామం కరీమాబాద్, వరంగల్ వరంగల్ జిల్లా వద్ద గల 218.83 చ.గజాల విస్తీర్ణపు సర్వే నం. 546లోని వార్డు నం.16, బ్లాక్ నం. 1లో గల ఇ.నం. 16-1-551/1 గల నివాసిత ఇల్లు కలిగిన ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** రోడ్, **పశ్చిమం:** ఆదెపు కొమురయ్య ఇ.నం. 16-1-552, **ఉత్తరం:** పోరండ్ల ఐలయ్య ఇ.నం. 16-1-553, **దక్షిణం:** గుండేటి మల్లయ్య ఇ.నం. 16-1-551.
తేది: 11-01-2024 సం/-
ప్రదేశం: వరంగల్ **అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్**
A/c No: 73133581491 **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, VOJJALA MEENA KUMARI, D/o. Dinkar Rao, R/o. 13-4-15, PNo. 504, Gouri Apt., Mattewada, Warangal, TS. Changed My Name as AVUNOORI MEENA, W/o. Rathnakar Rao. NT-319337
★I, VYAMSANI SRINIVAS, R/o. 11-9-408, Rd.No. 25, O'City, Near LIC Sales and Training Office, Warangal-506 002, T.S. Changed My Name as VAMASANI SRINIVAS, S/o. Vyamsani Laxminarayana. NT-319337

CHANGE OF NAME
I, GORUKANTI SOMAKKA, W/o. GORUKANTI PRABHAKAR RAO (New Name), previously called G.SAMAKKA, W/o. GORUKANTI PRABHAKAR RAO (Old Name), and R/o. H.No. 1-7-183, Revenue Colony, Subedari, Hanamkonda Mandal, Hanumakonda Dist.- 506001, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME
I, THATIPALLY MADHAVI, W/o. THATIPALLY GOPALA KRISHNA MURTHY (New Name), previously called BHUVANAGIRI MADHAVI, D/O. RAVINDRA GUPTA (Old Name), and R/o. H.No. 2-5-267 to 270/303, Flat No. 303, Srikrishna Enclave, Nakkalagutta, Beside: Narayana School, VTC Hanamkonda, Hanumakonda Dist.- 506001, T.S., India. and solemnly declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

భక్తులకు ఇబ్బందులు రావద్దు

● పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి ● అగ్రంపహాడ్ పరిసరాల పరిశీలన

ఆత్మకూరు: జాతర పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు/గీసుగొండ, జనవరి 16 : మినీ మేడారంగా పేరుగాంచిన అగ్రంపహాడ్ సమ్మక్క - సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం గీసుగొండ మండలం మనుగొండ నుంచి బైక్‌పై ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ జాతర జరిగే ప్రాంతానికి వరకు రోడ్డును పరిశీలిస్తూ చేరుకున్నారు. గద్దెల సమీపంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు సౌకర్యాలు, మౌలిక వసతులకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో వెంటనే చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులను ముమ్మరం చేయాలన్నారు. ఈఈ శంకరయ్య, డీఈ లింగారెడ్డి, ఈవో శేషగిరి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గీసుగొండలో ఈనెల 23 నుంచి 27 వరకు జరగనున్న లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి ఆవిష్కరించారు. చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మండల నాయకులు కొమురారెడ్డి, ప్రవీణ్, సంజీరెడ్డి పాల్గొన్నారు. కాగా, గంగదేవిపల్లిలో మనుగొండకు చెందిన అల్లం బాలకిశోర్‌రెడ్డి తండ్రి అల్లం జ్యోజిరెడ్డి జ్ఞాపకార్థం రూ.15లక్షలతో ఆర్చి నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీపీ సౌజన్య, మండల నాయకులు కొమురారెడ్డి, శ్రీనివాస్, మర్రెడ్డి, దాత బాలకిశోర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం

పరకాల : పట్టణంలోని షిర్డీసాయి సత్సంగ్ మందిరంలో 20వ వార్షికోత్సవాన్ని నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రత్యేక పూజలు చేశారు. భజన పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. ఆలయ ఫౌండర్ డాక్టర్ విజయపాల్‌రెడ్డి, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఊరుగొండ లక్ష్మీనర్సింహస్వామికి మొక్కులు

దామెర : మండలంలోని ఊరుగొండ లక్ష్మీనర్సింహస్వామి జాతరకు భక్తులు మంగళవారం పోటెత్తారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరాగా ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అలాగే ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్‌రెడ్డి, పోలెపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జక్కుల రాణీ రవీందర్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఏటీఎంల ధ్వంసం

- **జల్సాలకు అలవాటు పడి ఈజీ మనీ కోసం అడ్డదారి**
- **నాలుగు గంటల్లోనే యువకుడిని పట్టుకున్న పోలీసులు**

నర్సంపేట, జనవరి 16 : యువకుడు జల్సాలకు అలవాటు పడ్డాడు. మద్యానికి డబ్బులు లేకపోవడంతో ఈజీ మనీ కోసం ఏటీఎంలను ధ్వంసం చేశాడు. దొంగతనం చేయబోయి కటకటలాపాలయ్యాడు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ రవీందర్ వివరాలు వెల్లడించారు. నర్సంపేట పట్టణానికి చెందిన మేడిద వంశీ(19) కొరియర్ బాయ్‌గా పని చేస్తున్నాడు. అతడు జల్సాలకు అలవాటు పడ్డాడు. ఇంట్లో రూ. 600 తీసుకొని వెళ్లి వైన్ షాపులో బీర్లు కొనుక్కొని తాగాడు. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ఏటీఎంల్లో ఉన్న డబ్బులను అక్రమంగా కాజేయాలనుకున్నాడు. ద్వారకపేట రోడ్డులో ఎస్‌బీఐ ఏటీఎం, మల్లంపల్లి రోడ్డులో ఎస్‌బీఐ ఏటీఎం, వరంగల్‌రోడ్డులో హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎం, నెక్కొండరోడ్డులో కెనరా బ్యాంకు ఏటీఎం, పాకాల రోడ్డులోని కొటక్ మహేంద్ర బ్యాంకు ఏటీఎంలో చొరబడి మిషన్లను ధ్వంసం చేశాడు. అయితే, డబ్బులు తీసేందుకు యత్నించి విఫలమయ్యాడు. పోలీసులకు ఫిర్యాదు అందడంతో వెంటనే నాలుగు గంటల్లో సీసీ టీవీ పుటేజీలను పరిశీలించారు. వీటి ఆధారంగా మేడిద వంశీగా గుర్తించి పట్టుకున్నారు. అతడు తాగుడుకు బానిసై ఏటీఎంల్లో దొంగతనం చేయాలని ప్లాన్ వేశాడని, మిషన్లను రాళ్లతో ధ్వంసం చేసి సుమారు రూ. 4.50 లక్షల ఆస్తి నష్టం కలిగించినట్లు డీసీపీ వెల్లడించారు. కేసును ఛేదించిన సీఐ రవికుమార్, ఎస్సై రవికుమార్, కానిస్టేబుళ్లు రమేశ్, శ్రీధర్, అక్బర్ పాషాను ఆయన అభినందించారు. సమావేశంలో నర్సంపేట ఏసీపీ తిరుమల్, సీఐ రవికుమార్, ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

'బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలి'

నయీంనగర్, జనవరి 16 : బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో రైతు, వ్యవసాయ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా నెల రోజులపాటు ప్రజాచైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి19న జిల్లా సదస్సు, 26న ట్రాక్టర్స్ ర్యాలీ, జనవరి 27 నుంచి ఫిబ్రవరి 15 వరకు ఇంటింటా ప్రచారం, ఫిబ్రవరి 16న సమ్మెను వియవంతం చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుల రాములు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ ఉన్నారు.

నిందితుల పట్టివేత

కరీమాబాద్, జనవరి 16: ఇటీవల మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొల్లికుంటలో దొంగతనానికి పాల్పడిన నిందితులను మామునూరు పోలీసులు సోమవారం పట్టుకున్నారు. గీసుగొండకు చెందిన గోసికొండ రాకేశ్ మరో ఇద్దరితో కలిసి దొంగతనం చేశాడు. ముగ్గురిలో రాకేశ్, కొత్తూరి కుమార్‌ను అదుపులోకి తీసుకోగా, చిలుపూరి కృష్ణారెడ్డి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి చెవి కమ్మలు, పట్టగొలుసులు స్వాధీనం చేసుకున్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

జాతర ఏర్పాట్ల తనిఖీ

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

ఐనవోలు, జనవరి 16: ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర ఏర్పాట్లను సోమవారం అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తనిఖీ చేశారు. 'ఐనవోలు జాతరలో ఏర్పాట్లు అంతంత మాత్రమే' శీర్షికతో నమస్తే తెలంగాణలో జనవరి 15న కథనం ప్రచురితమైంది. విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ జాతరను సందర్శించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచనాలు చేశారు. లోపాలను గుర్తించి వెంటనే సరిచేయాలని ఆదేశించారు.

'మ్యాన్‌హోల్ ఘటనపై విచారణ చేపడుతాం'

వరంగల్, జనవరి 16 : నగరంలోని కీర్తినగర్ రహదారి మ్యాన్‌హోల్‌లో పడి వ్యక్తి మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ చేపడుతామని బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో పబ్లిక్ హెల్త్ విభాగం ద్వారా పైప్ లైన్లు, రిజర్వాయర్ల నిర్మాణం, మ్యాన్ హోల్స్‌పై మూతలు ఏర్పాటు చేసే పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ విభాగాన్ని కోరినట్లు పేర్కొన్నారు.

రేపు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు

దామెర, జనవరి 16 : మండలంలోని ల్యాదెల్లలో ఎన్ఆర్ఐవీఏ (నాన్ రెసిడెన్స్ ఇండియన్స్ వాసవీ అసోసియేషన్) స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో ఈనెల 18న ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి తెలిపారు. నిపుణులైన వైద్యులతో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్యాన్సర్ బాధితులకు చికిత్స అందించేందుకు ఆరెపల్లి సమీపంలోని ప్రతిమ క్యాన్సర్ ఆస్పత్రితో సంప్రదిస్తున్నామని వివరించారు. రాజేందర్, గన్ను సతీశ్, సుమన్ పాల్గొన్నారు.

కిట్స్‌లో వర్క్‌షాపు ప్రారంభం

హసన్‌పర్తి, జనవరి 16: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం డ్రోన్-టెక్ ఇగ్నిషన్ వెబ్‌నార్, వర్క్‌షాపును ప్రారంభించారు. ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సెంటర్ ఫర్ ఐస్కేర్‌ఆర్‌ఈలో రెండు రోజుల డ్రోన్-టెక్ ఇగ్నిషన్ వెబ్‌నార్, వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేశ్

మల్లికార్జునస్వామికి అరూరి పూజలు

వర్ధన్నపేట/పర్వతగిరి/మడికొండ, జనవరి 16: కట్రియాలలో మల్లికార్జునస్వామి జాతర కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అరూరికి సర్పంచ్ గుజ్జ సంపత్‌రెడ్డి, ఒగ్గు పూజారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రమేశ్‌ను స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్‌ఖన్నా పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరి మండలంలోని గోపనపెల్లి దూడెల మల్లికార్జునస్వామిని అరూరి దర్శించుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ పంజా మహేశ్, ఎంపీటీసీ సూర రమేశ్, ఉపసర్పంచ్ సూర అశోక్, ట్రస్టు చైర్మన్ బెల్ల బాలరాజు, రవి తదితరులు ఉన్నారు. అంతేకాకుండా వరంగల్ 46వ డివిజన్ మడికొండకు చెందిన అరూరి హనుమంతరావు, 44వ డివిజన్ కడిపికొండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు దామెరుప్పల కోటి తల్లి లక్ష్మమ్మ, 2వ డివిజన్ వంగపహాడ్‌కు చెందిన మాజీ సర్పంచ్ పిన్నింటి కొండల్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను అరూరి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

మంత్రిని కలిసిన జాతర కమిటీ

మడికొండ, జనవరి 16: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మంగళవారం అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా మినీ మేడారం జాతరలో చేపట్టాల్సిన సదుపాయాలు, ఏర్పాట్లపై ఆమెకు వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో జాతర చైర్మన్ కోడూరు భిక్షపతి, ఆర్గనైజర్ దాసి రాందేవ్, కోశాధికారి బైరి నాగరాజు, కమిటీ సభ్యులు బైరి హరినాథ్, ఆవునురి కుమారస్వామి, కేడల పద్మ, మంతెన సునీత, బజ్జురి వీరేశం, ఆనందం, అశోక్, స్వామి, నాగరాజు, కుమారస్వామి ఉన్నారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం దోనెగుట్ట ఆలయ ధర్మకర్తలు..

న్యూశాయంపేట : గ్రేటర్ పరిధి 31వ డివిజన్ న్యూశాయంపేటలోని సంతోష లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం దోనెగుట్ట ఆలయ ధర్మకర్తలు గ్రంధి సూర్యనారాయణ, సత్యవతమ్మ, వేల్పుల మోహన్‌రావు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో కమిటీ సభ్యులు భారతాల వెంకన్న, కాసం మల్లికార్జున్, వెనుకంటి కుమార్, కార్పొరేటర్ మామిండ్ల రాజు, ఆలయ అర్చకులు జీడికంటి కృష్ణప్రసాద్ ఆచార్యులు ఉన్నారు.

20లోగా దరఖాస్తులు చేసుకోవాలి

మడికొండ, జనవరి 16: తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ ఎస్.మల్లారెడ్డి సూచించారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే రూ. 100 రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వీరికి ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

రైల్వే కార్మికుల క్రికెట్ పోటీలు ప్రారంభం

కాజీపేట, జనవరి 16 : కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని రైల్వే స్టేడియంలో 75వ రిపబ్లిక్ డేను పురస్కరించుకుని రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులకు నిర్వహించిన సికింద్రాబాద్ డివిజన్‌స్థాయి క్రికెట్ పోటీలను రైల్వే సీనియర్, డీఎంఈ, డీఈఈలు స్వరాజ్‌కుమార్, ప్రశాంత కృష్ణ సాయి మంగళవారం ప్రారంభించారు. ఫ్రెండ్స్ లెవన్ వర్సెస్ యూత్ వారియర్స్ టీమ్‌ల నడుమ టాస్ వేసి మ్యాచ్‌ను వారు ప్రారంభించారు. ఇరువర్గాల క్రీడాకారులను పరిచయం చేసుకొని వేర్వేరుగా మాట్లాడారు. ఏడీఈఎన్ నార్త్ రామకృష్ణ రాజు, ఇన్‌స్టిట్యూట్ సెక్రెటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రెటరీ రాజయ్య, కోశాధికారి గిరిమిట్ల రాజేశ్వర్‌రావు, సభ్యులు ధరావత్ రఘు, ప్రశాంత్, ప్రవీణ్, రవికుమార్, ప్రశాంత్‌కుమార్, ఆర్గనైజర్లు సునీల్, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

'తైబందీపై గందరగోళానికి తెరదించాలి'

ఖానాపురం, జనవరి 16: పాకాల తైబందీపై రైతుల్లో నెలకొన్న గందరగోళానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెంటనే తెరదించాలని ఎంపీపీ వీ ప్రకాశ్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీ నాయక్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత నెల 18న అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే పాకాల తైబందీని పూర్తిస్థాయిలో ఖరారు చేసి, జనవరి 8న నీటిని విడుదల చేశారన్నారు. చివరి ఆయకట్టు వరకూ నీరందిస్తామని, ఎకరం కూడా ఎండిపోకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని దొంతి ప్రకటించారని గుర్తు చేశారు. దీంతో రైతులు నార్లు పోసుకోగా, మరికొందరు నేరుగా విత్తనాలు వెదజల్లుకున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు తైబందీ విషయంలో స్పష్టత లేకపోవడంతో అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో తేల్చకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పూర్తిస్థాయి ఆయకట్టుకు తైబందీ ప్రకటించి గత ఏడాది నీరందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, బాబురావు, ఎల్లయ్య, మౌలానా, కోరె సుధాకర్, లింగయ్య, నర్సయ్య, రాంనర్సింహారెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

ఖానాపురంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

అభాగ్యులకు అండగా నిలువాలి

మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేట, జనవరి 16 : అభాగ్యులు, నిరాశ్రయులకు అండగా నిల